

ప్రైవేటులో పేదలకు..

ప్రైవేటులో పేదలకు ఉచిత విద్య లభించనుంది. దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

-IIలో



పిచ్చికుక్క దాడిలో..

కాశీబుగ్గలో పిచ్చికుక్క దాడిలో 17 మంది గాయపడ్డారు. బాధితులు ఆస్పత్రికి వెళ్లారు.

-IIలో

మలేరియాపై అప్రమత్తత

అరసవల్లి: జిల్లాలో మలేరియా కేసులు తగ్గాయని, అయినా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోజు విడిచి రోజు జ్వరం రావడం, వణుకుతో కూడిన జ్వరం, చెమటలు పట్టడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు గమనించాలని సూచించారు.

న్యూస్‌రీల్

బెల్ట్ దుకాణాలపై పోలీసుల దాడి



పోలాకి: 'మద్యం సిండికేట్ మాయాజాలం' పేరుతో ఈ నెల 25వ తేదీన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి పోలీసులు స్పందించారు. పోలాకి మండలంలో పలుగ్రామాల్లో బెల్ట్ నిర్వాహకుల ఇళ్లలో సోదాలు చేశారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. జడూరు జంక్షన్‌లో ఒక దాబాలో 19 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, దాబా యజమాని బాబి సాహుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రంజిత్ తెలిపారు. అయితే తూతూ మంత్రంగా కాకుండా ఎక్సైజ్ అధికారులతో కలసి బెల్ట్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సాక్షి ఎఫెక్ట్...

ఎన్‌పీటీఈఎల్ కోర్సు పరీక్షల నిర్వహణ



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు శనివారం ఎన్‌పీటీఈఎల్ పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించారు. 2768 మంది విద్యార్థులకు విడతల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు 65 మంది పరీక్ష రాశారు. ఆదివారం, మే 3, 4, 5 తేదీల్లో మిగతా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నారు. అడ్మినిస్ట్రేటివ్, ఎగ్జామినేషన్, ఐటీ ఇన్‌ఫ్రా బృందాలు పరీక్షలు పర్యవేక్షించాయి. ఈ పరీక్షలు విద్యార్థుల వృత్తి నైపుణ్యాలకు దోహద పడతాయని శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ కొక్కిరాల వెంకటగోపాలధన బాలాజీ చెప్పారు.

28న మహిళా క్రికెట్ జట్ల ఎంపికలు

శ్రీకాకుళం అర్బన్: మహిళా క్రికెట్ జట్ల ఎంపికలకు రంగం సిద్ధమైంది. జిల్లా స్థాయి అండర్-15, అండర్-19, సీనియర్స్ వయో విభాగాల్లో ఎంపికలను నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షులు పీవైఎస్ శాస్త్రి, కార్యదర్శి హసన్ రాజా షేక్, మెంటార్ ఇలియాస్ మహ్మద్, కోశాధికారి మదీనా శైలానీ సంయుక్తంగా పేర్కొన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఈ ఎంపికల ప్రక్రియను నిర్వహించనున్నారు.

బుడగట్లపాలెం సెట్టింగులో

బాబు గారి షూటింగ్!



మత్స్యకారులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

- ప్రైవేటు కార్యక్రమంలా మత్స్యకారుల సేవలో పథకం కార్యక్రమం
- ఎంపిక చేసిన టీడీపీ కార్యకర్తలకు 2వేల పాసులు జారీ
- సాధారణ మత్స్యకారులకు దక్కని ప్రవేశం

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం:

మత్స్యకారులైతే సరిపోదు.. టీడీపీ నాయకులు ఎంపిక చేసి ఉండాలి. జనసేన, బీజేపీ జెండాలు మోస్తే సరిపోదు.. జై టీడీపీ అని ఉండాలి. ఎన్నికల్లో పనిచేస్తే సరిపోదు.. పాస్ సంపాదించుకునేంత పలుకుబడి ఉండి తీరాలి. చంద్రబాబు జిల్లా పర్యటన సందర్భంగా రుజువైన నిజాలివి. ఓ డైరెక్టర్ సినిమా ఏ రకంగానైతే షాట్ రెడీ అన్నట్టుగా చిత్రీకరిస్తారో ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో చంద్రబాబు పర్యటన కూడా అదే రకంగా జరిగింది. ఎక్కడా బయట వ్యక్తులకు అవకాశం ఇవ్వలేదు. నిలదీసే అవకాశాలు ఉన్నాయని ముందస్తుగా అప్రమత్తమై పాసులున్న వారికే అనుమతి అని మెలిక పెట్టారు.

నిలదీస్తారనే భయంతోనే..

మత్స్యకారుల వేట విరామ సమయంలో ఇచ్చే భృతిని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఒక ఏడాది ఎగ్గొట్టేసిన విషయం తెలిసిందే. గత ఏడాది వేట భృతి ఇవ్వకుండా ఈ ఏడాదికి సంబంధించి మాత్రమే ఇస్తున్నట్టు ప్రకటించారు. దీంతో మత్స్యకారులు చాలా వరకు ఆవేదనతో ఉన్నారు. గత ఏడాది వేట భృతి సంగతేంటని నిలదీసేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని నిఘా వర్గాలు ముందస్తుగా పసిగట్టినట్టు ఉంది. దానిలో భాగంగా శనివారం చంద్రబాబు పర్యటనను విస్తృత ఆంక్షల మధ్య నిర్వహించారు. సభా ప్రాంగణానికి 3 కిలోమీటర్ల దూరంలోనే ఆంక్షలు పెట్టారు. అటు కుప్పిలి ఇటు కొచ్చెర్ల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎవరికైతే పాసులిచ్చారో వారిని మాత్రమే లోపలికి వదిలారు. పాసులు లేని వారిని వెనక్కి పంపించేశారు. ఇక, 2వేల వరకు పాసులు ఎంపిక చేసిన టీడీపీ సానుభూతి పరులకు మాత్రమే ఇచ్చారు. దీంతో వారు మాత్రమే సభా ప్రాంగణంలోకి వచ్చారు.

సెట్టింగ్‌లతో షూటింగ్‌లా..

షూటింగ్ స్పాట్ అందరికీ కనిపించేలా సముద్రతీరంలో సెట్టింగ్స్ పెట్టి, ఎంపిక చేసిన మత్స్యకారులతో భేటీ అయ్యారు. ఎంపిక చేసిన వారికి ట్రాన్స్‌మీటర్స్ పెట్టి, వారి సమస్యలేంటని అడిగించారు. అక్కడే సిద్ధంగా ఉంచిన ఎండుచేపలను పరిశీలించారు. వారు ఎంపిక చేసిన మహిళలతో చేపలు ఎండబెట్టే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాల్‌కు చేరుకుని బోట్లు మరమ్మతులు చేసే వారితో సంభాషించారు. తర్వాత మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజావేదికలో తమకు కావాల్సిన వ్యాపార, పారిశ్రామిక వేత్తలను వెంట బెట్టుకుని జీరో పావర్టీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఎంపిక చేసిన మత్స్యకారులతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారడిగిన ప్రతి దానికి 'చేసేద్దాం' అని అక్కడికక్కడే హామీలిచ్చారు. కానీ, ఎప్పటిలోగా చేస్తామన్న దానిపై క్లారిటీ ఇవ్వలేదు.

తర్వాత బహిరంగ సభలో మాట్లాడారు. ఇది కూడా బహిరంగ సభ అనేదాని కంటే క్లోజ్డ్ మీటింగ్ హాల్‌గా చెప్పుకోవాలి. ఎంపిక చేసిన, పాసులిచ్చిన వ్యక్తులకే ప్రాంగణంలోకి ప్రవేశం ఉండటంతో అంతా పథకం ప్రకారం సాగింది. ఎక్కడా ఎలాంటి అభ్యంతరాలు లేకుండా, నిలదీతలకు తావులేకుండా జాగ్రత్తగా చూసుకున్నారు. వాస్తవంగా గత ఏడాది వేట భృతి ఎగ్గొట్టడంపై ప్రశ్నించేందుకు చాలా మంది మత్స్యకారులు ఎదురు చూసినా వారికెవ్వరికీ లోపలికి ప్రవేశం లేకపోవడంతో అడిగేందుకు అవకాశం లేకుండా పోయింది. బహిరంగ సభ అనుకుని చాలామందిని ఆ పార్టీ నాయకులు తీసుకొచ్చినప్పటికీ స్క్రిప్ట్ ప్రకారం పాసులున్న వారికే అనుమతి ఇవ్వడంతో నేతల తరలింపులో వచ్చిన వారు కూడా అసంతృప్తితో వెనుదిరిగారు.



ఎండబెట్టిన చేపలు పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

విన్నపాలు వినలేదు



వినతి పత్రం అందజేయడానికి వచ్చిన రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం

ఎచ్చెర్ల క్యాంపస్: ముఖ్యమంత్రి బుడగట్లపాలెం పర్యటనకు వచ్చిన నేపథ్యంలో రెల్లికుల సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు వినతి ఇచ్చేందుకు శనివారం వచ్చారు. సెక్యూరిటీ అనుమతించకపోవటంతో నిరాశగా వెనుదిరిగారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకుల దృష్టికి సమస్య తీసుకువెళ్లినా వారు సైతం చేతులెత్తేశారు. ఎస్సీ వర్గీకరణ వల్ల రెల్లి కులస్తులకు తీరని అన్యాయం జరుగుతుందని ఈ సంఘ ప్రతినిధులు గొల్లపల్లి మోహనరావు, బెవర రమణారావు తదితరులు అన్నారు.

జనసేన, బీజేపీ నేతలకు అవమానం

బీజేపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించిన ఎచ్చెర్ల నియోజకవర్గంలో పర్యటన సాగినా ఆ పార్టీ నేతలను గౌరవించలేదు. జనసేన నాయకులకు అదే ట్రీట్‌మెంట్ ఇచ్చారు. 300మంది టీడీపీ నాయకులకు సరిపడేలా ఏసీ సౌకర్యంతో కూడిన టెంట్ ఏర్పాటు చేశారు. అక్కడే మంచినీటి బాటిళ్లు, ఇతరత్రా సదుపాయాలు కల్పించారు. కానీ, బీజేపీ, జనసేన నాయకులకు ఏర్పాటు చేసిన టెంట్‌లో అలాంటి సౌకర్యం కల్పించ లేదు. మంచినీటి ప్యాకెట్లు పెట్టి చేతులు దులుపుకున్నారు. దీంతో బీజేపీ, జనసేన నాయకులు అసంతృప్తితో వెనుదిరిగారు.

గుడారాల్లో సమావేశాలేమిటి?

రణస్థలం/ఎచ్చెర్ల క్యాంపస్: తమ ప్రాంతానికి వచ్చి తమ ఊర్లో సమావేశం పెట్టి పాసులున్నా వదలకపోవడం ఏమిటని బుడగట్లపాలెం, కుప్పిలి, కొవ్వాడ, కొచ్చెర్ల, పాతర్లపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. పోలీసులతోనూ కాసేపు వాగ్వాదం చేశారు. సీఎం చంద్రబాబు సభకు వారి వద్ద పాసులు ఉన్నా పోలీసులు లోపలకు పంపించకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గుడారాల్లో సమావేశాలు నిర్వహించడమేంటని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తమ గ్రామాల్లోకి వచ్చినప్పుడు చెబుతామని అన్నారు. చాలాసేపు ఎండలో నిల్చుని వెనుతిరిగారు.



నిరాశగా వెనుదిరుగుతున్న టీడీపీ శ్రేణులు

- సువిశాల తీర ప్రాంతం ఉన్న మన జిల్లాలో ఇంత వరకు ఒక్క పోర్టును నిర్మించుకోలేకపోయాము.. చంద్రబాబు ఆశీస్సులతో మూలపేట పోర్టు నిర్మించుకుంటున్నామని వేదికపై చెప్పి వైఎస్ జగన్ హయాంలో నిర్మించిన మూలపేట పోర్టును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తమ ఖాతాలో వేసుకున్నారు. జగన్ సర్కారు హయాంలో చాలా వరకు నిర్మాణం జరిగిన మూలపేట పోర్టును తాము నిర్మిస్తున్నట్టుగా చెప్పుకోవడం సిగ్గు చేటుగా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు.



ఈ ప్రశ్నలకు జవాబేది బాబూ..!

- జిల్లాలో సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడులు జిల్లా అభివృద్ధికి, మత్స్యకారుల వలసల నివారణకు ఏం చేశారో చెప్పాలి.
- అధికార దాహంతో చంద్రబాబు లేనిపోని హామీలన్నీ ఇచ్చేసి ఇప్పుడేమో అప్పుల లెక్కలు చూపిస్తున్నారు.
- మత్స్యకారుల్ని ఓటు బ్యాంక్‌గా వాడుకుని వదిలేస్తామంటే మత్స్యకారుల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదు.
- జిల్లాపై, మత్స్యకారులపై ప్రేమాభిమానాలుంటే వైఎస్సార్‌సీపీ హయాంలో శంకుస్థాపన చేసిన పోర్టులన్నీ పూర్తిచేసి వలసల నివారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకరించాలి.
- ఫిష్ ఆంధ్రా షాపుల కోసం వెటకారంగా మాట్లాడిన చంద్రబాబు, అచ్చెన్నాయుడులు.. ఇప్పుడేమో రొయ్యలు మార్కెటింగ్ పెంచాలని.. అప్పుడే వ్యాపారులు నష్టాలబారిన పడకుండా ఉంటారని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది.

శ్రీకాకుళంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

30లోపు ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు చెల్లించాలి

శ్రీకాకుళం: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఓపెన్ స్కూల్) 2025 మే నెలలో జరగబోయే ఎస్‌ఎస్‌సీ, ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబంధించి ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఈ నెల 30వ తేదీలోపు పరీక్ష పీజు చెల్లించాలని డైరెక్టర్ ఓపెన్ స్కూల్ వారు తెలియజేశారని జిల్లా విద్యాధికారి (డీఈఓ) ఎస్.తిరుమల చైతన్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజు ఎస్‌ఎస్‌సీకు ఒక్కో సబ్జెక్ట్‌కు రూ.100, ఇంటర్ పరీక్ష ఫీజు ఒక్కో సబ్జెక్ట్‌కు రూ.150 ఈ నెల 30వ తేదీలోపు కట్టాలన్నారు. రూ.50 అపరాధ రుసుంతో మే 4వ తేదీలోగా చెల్లించాలని, తత్కాల్ రుసుం కింద సబ్జెక్ట్‌కు రూ.1000 మే 5లోగా చెల్లించాలని డీఈఓ తెలిపారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోడ్డు పరిశీలన



బడ్డుమర్రి ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న కమిటీ సభ్యుడు కిరణ్ పాధి

పాతపట్నం, మెళియాపుట్టి: మండలంలోని బడ్డుమర్రి, ఏఎస్ కవిటి గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన రహదారిని శనివారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ సభ్యులు కిరణ్ పాధి బృందం పరిశీలించింది. రహదారి నాణ్యత, ఉపాధి హామీ పథకం పనితీరు, క్షేత్ర స్థాయిలో వేతనదారులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పథకాన్ని పారదర్శంగా అమలు చేయాలని సూచించారు. మెళియాపుట్టి మండలంలోని హడ్డివాడ గ్రామంలో ఉపాధి హామి పథకం ద్వారా చేపట్టిన రహదారి పనులను కూడా పరిశీలించారు. ఐటీడీఏ డీఈఈ బి.శిమ్మయ్య, హిరమండలం, టెక్కలి ఏపీడీలు రాధ, శైలజలు, ఎంపీడీవో ప్రసాద్ పండా, జేఈలు ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, ఏపీఓలు సురేష్, రవి, ఈసీలు పాల్గొన్నారు.

28 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి సెలవుల సందర్భంగా ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పిల్లల సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు తెలిపారు. ఈ వేసవి శిబిరం ఈ నెల 28వ తేదీ నుంచి జూన్ 6 వరకు జరగనుంది. ప్రతి రోజు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు జరుగుతుంది. ఈ శిబిరంలో వివిధ విషయాల్లో శిక్షణలు, కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న అముద్రిత కథలు చెప్పడం, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసుకునే అవకాశం ఈ శిబిరం ద్వారా లభించనుంది. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు శనివారం ఓ ప్రకటనలో కోరారు.

పలాసలో ఒడిశా గవర్నర్



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు

కాశీబుగ్గ: ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు శనివారం పలాసలో బస చేశారు. పలాస మండలం రామకృష్ణాపురం రెవెన్యూ పరిధిలో ఉన్న పవర్‌గ్రిడ్ గెస్ట్ హౌస్‌లో విశ్రాంతి తీసుకున్నారు. ఒడిశా-ఆంధ్రా మధ్య ప్రయాణిస్తూ జాతీయ రహదారి పక్కన ఉన్న గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం తిరిగి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పలాస తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి మర్యాద పూర్వకంగా కలిశారు.

వేడికి విరుగుడు





ఓ కూల్ డ్రింకు తాగకుండా, ఓ కర్బూజా ముక్క తినకుండా వేసవి పూర్తి కాదు. మండే ఎండలకు ఇవే విరుగుడు. జిల్లా కేంద్రంలో నెల రోజులుగా వీటి విక్రయాలు ఊపందుకున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం



పిల్లల వ్యవసాయం

బడికి సెలవులివ్వడంతో పిల్లలు రెక్కలు విప్పుకుని విహరిస్తున్నారు. ఇష్టమైన పనుల్లో తలమునకలవుతున్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో పిల్లలు తండ్రికి వరి కుప్పలు పేర్చడంలో ఇలా సహాయపడ్డారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం



రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



కొసరాజుకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న అంబులెన్స్ సిబ్బంది

నరసన్నపేట: జాతీయ రహదారిపై మడపాం వంశధార వంతెనపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇచ్ఛాపురానికి చెందిన కొసరాజు అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్ర గాయాలు కావడంతో హైవే అంబులెన్స్‌లో ప్రాథమిక వైద్యం అందించి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

ప్రైవేటులో పేదలకు ఉచిత విద్య

- ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం విద్యార్థులకు ఉచిత విద్య
- ఈ నెల 28 నుంచి మే 15 వరకు దరఖాస్తులకు అవకాశం
- అనాథలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులకు ప్రాధాన్యం



ప్రైవేటు స్కూల్లో చదువుతున్న విద్యార్థులు

నరసన్నపేట: ప్రైవేటు విద్యా సంస్థల్లో నిరుపేదలు ఉచితంగా చదువుకునే సౌలభ్యాన్ని గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కల్పించింది. విద్యా హక్కు చట్టం -2009, సెక్షన్ 12(1)(సీ) ప్రకారం ప్రైవేటు స్కూల్స్‌లో పేదల పిల్లలు కూడా చదువుకునేందుకు చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా 2023 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు 2025-26 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో ఉచిత ప్రవేశాలకు అడ్మిషన్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంట్లో భాగంగా ఈ నెల 28 నుంచి దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే నెల 15 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఉచిత పథకంలో 2023లో 1120 మంది, 2024 విద్యా సంవత్సరంలో 1127 మంది విద్యార్థులు జిల్లాలో అడ్మిషన్లు పొందారు. ఒకటో తరగతిలో చేరే విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు 25 శాతం పేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలి.

ఏ వర్గానికి ఎంత శాతమంటే..

- ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న వర్గాల(అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు) విద్యార్థులకు 5 శాతం సీట్లు కేటాయిస్తారు.
- షెడ్యూల్ కులాలకు 10 శాతం, షెడ్యూల్ తెగలకు 4 శాతం సీట్లు ఇస్తారు.
- బలహీన వర్గాలకు చెందిన బీసీ, మైనారిటీ, గ్రామీణప్రాంతాల్లో కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ. 1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో కుటుంబ ఆదాయం రూ. 1.44 లక్షలకు మించకుండా ఉన్న పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయిస్తారు.

దరఖాస్తుదారులు ఇవ్వాల్సిన డాక్యుమెంట్లు..

- ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ కోసం తల్లిదండ్రుల ఆధార్‌కార్డు/ ఓటు కార్డు/ రేషన్ కార్డు/ భూమి యాజమాన్య పత్రం/ఉపాధి హామీ జాబ్ కార్డు/పాస్‌పోర్టు/ డ్రైవింగ్ లైసెన్స్/విద్యుత్ బిల్లు/ రెంటల్ ఎగ్రిమెంట్(ఇంటి అద్దె) కాపీ మూడింటిని సమర్పించాలి.
- పిల్లల వయసు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి

ఆన్‌లైన్ వెబ్‌సైట్..

- డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సీఎస్ఈ.ఏపీ.జీఓవి.ఇన్

అర్హత వయసు..

- సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ/ఐబీ సిలబస్‌ను అనుసరిస్తున్న పాఠశాలల్లో ప్రవేశం కోసం ఏప్రిల్ 2, 2019 నుంచి మార్చి 31, 2020 మధ్య జన్మించి ఐదేళ్ల వయసు నిండి ఉండాలి.
- స్టేట్ సిలబస్‌ను అనుసరిస్తున్న పాఠశాలల్లో ప్రవేశం కోసం జూన్ 2,2019 నుంచి మే 31, 2020 మధ్య జన్మించి 5 ఏళ్ల వయసు నిండి ఉండాలి.
- అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ, మైనారిటీలతో పాటు అల్పాదాయ వర్గాల విద్యార్థులు అర్హులు.

ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్ సమర్పించాలి.

- 28-04-2025 నుంచి 15-05-2025 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారు.
- దరఖాస్తులు దగ్గర్లో ఉన్న సచివాలయాలు, మీ సేవా కేంద్రాలు/ఇంటర్‌నెట్, మండల విద్యాశాఖాధికారి కార్యాలయాల్లోనూ చేసుకోవచ్చు.

అవకాశం సద్వినియోగం చేసుకోవాలి



విద్యా హక్కు చట్టం అనుసరించి గత ప్రభుత్వం ఈ అవకాశాన్ని పేద విద్యార్థులకు కల్పించింది. దీన్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుంది. పేద వర్గాల పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

– పి.దాలినాయుడు, ఎంఈఓ నరసన్నపేట

తులసిమాల అలంకరణలో..



జిల్లా కేంద్రంలోని చిన్నబజారులో దూదివారి వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామిని తులసిమాలలతో అలంకరించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామికి అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

– శ్రీకాకుళం కల్చరల్

అంగన్‌వాడీ కేంద్రాలపై కేంద్ర బృందం ఆరా



కొర్ని అంగన్‌వాడీ కేంద్రంలో కేంద్ర బృంద సభ్యులు

గార : గార ప్రాజెక్టు పరిధిలోని కొర్ని అంగన్‌వాడీ కేంద్రాన్ని నాగాలాండ్‌కు చెందిన జుబోమో జామి, ఒబెద్ మఘ శనివారం సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రకటించిన 'సుపోషణ పంచాయతీ'కి ఎంపిక చేసేందుకు జిల్లాలో ఈ బృందం పర్యటిస్తోంది. బాలామృతం పంపిణీ, రోజువారి అందించే ఆహారం, గుడ్లు వినియోగం, చిన్నారుల బరువు, ఎత్తు కొలవడం, ఆట వస్తువుల వినియోగం, చిన్నారులకు అందించే పుస్తకాలు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితిపై రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, పోషణ వాటికలు నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో గార సీడీపీవో పి.నాగరాణి, రణస్థలం సీడీపీవో సీహెచ్.ఝాన్సీభాయి, అంగన్‌వాడీ కార్యకర్తలు వజ్జ అలివేలు మంగమ్మ, ఎన్ని గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన పౌరాణిక ప్రదర్శనలు



పౌరాణిక కళాకారుడు రామకృష్ణను రజత మకుటంతో సత్కరిస్తున్న నిర్వాహకులు



మయసభ నాటకంలో ఓ సన్నివేశం

శ్రీకాకుళం కల్చరల్: పౌరాణిక కళాకారుడు మోహనరావు ప్రదర్శనలను 40 ఏళ్లుగా ఇప్పటికీ ఆదరిస్తుండటం గొప్ప విషయమని పలువురు వక్తలు కొనియాడారు. జిల్లా కేంద్రంలోని బాపూజీ కళామందిర్‌లో మహాలక్ష్మీ ఆధ్యాత్మిక సామాజిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో హార్మోనియం కళాకారుడు బి.ఎ.మోహనరావు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు పౌరాణిక ప్రదర్శనలు శనివారం ఏర్పాటు చేశారు. అనంతపురం జిల్లాకు చెందిన పౌరాణిక నటులు ధూపం రామకృష్ణ దంపతులను సత్కరిస్తూ 'గాన కిరీటి' బిరుదు ప్రదానం చేసి వెండి కిరీటం, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రదర్శించిన కురుక్షేత్రం, రామాంజనేయ యుద్ధం, గయోపాఖ్యానం, సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శనలు అలరించాయి. అర్ధరాత్రి వరకు ప్రదర్శనలు కొనసాగాయి. కార్యక్రమంలో పద్మశ్రీ యడ్ల గోపాలరావు, గంట్రెటి బలరాం, రిటైర్డ్ జడ్జి జి.వి.రమణ, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, నిక్కు అప్పన్న, సూర శ్రీనివాసరావు, గజల్ వాసుదేవాచారి, హైదరాబాద్‌కు చెందిన పౌరాణిక కళాకారులు కన్నేపల్లి సుబ్బారావు, ధర్మపురి గౌరీశంకర శాస్త్రి, విజయనగరం మున్సిపల్ కమిషనర్ పల్లి నల్లనయ్య, పెదపెంకి శ్రీరామ్, సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలియజేస్తున్న సిబ్బంది

జి.సిగడాం: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జి.సిగడాం మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణల పేరిట విడుదల చేసిన జీఓలో ఈఓపీఆర్డీలకు, పరిపాలనాధికారులకు 30 శాతం కోటాను అమలు చేస్తూ ఎంపీడీఓలుగా నియమించాలని, ఎంపీడీఓల డైరెక్ట్ నియామకాలకు స్వస్తి పలకాలని నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో పరిపాలనాధికారి రామకృష్ణ, రాజశేఖర్, రత్నకుమారి, వెంకట్, దాలిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నాపురంలో విషాదం



సోమేశ్వరరావు (ఫైల్)

నరసన్నపేట: మండలంలోని చెన్నాపురంలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన గంగు సోమేశ్వరరావు(28) తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నాపురం గ్రామానికి చెందిన సోమేశ్వరరావు భార్య శ్రావణితో కలిసి కోదాడలో టైల్స్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా ట్రిప్పర్ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన సోమేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. సోమేశ్వరరావు మృతితో తల్లిదండ్రులు తవిటేసు, నీలవేణి, భార్య శ్రావణి కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని చెన్నాపురం తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు కొంక్యాన వేణుగోపాలరావు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల టాపర్‌కు సత్కారం



కృష్ణచైతన్యను అభినందిస్తున్న ఉప విద్యాశాఖాధికారి విజయకుమారి, ఉపాధ్యాయులు

శ్రీకాకుళం అర్బన్: ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు అద్భుత ఫలితాలను సాధించాయని శ్రీకాకుళం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి 586 మార్కులతో టాపర్‌గా నిలిచిన కృష్ణచైతన్యను ఉపాధ్యాయులతో కలిసి శనివారం అభినందించారు. సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే ఉత్తమ బోధన అందుతోందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం గోవిందరావు, స్టాఫ్ సెక్రటరీ తేజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనదారుడు మృతి



గన్నెరాజు(ఫైల్)

సరుబుజ్జిలి: మండలంలోని ఇస్కలపాలెం గ్రామానికి చెందిన గుజ్జల గన్నెరాజు(67) ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న సమయంలో శనివారం ఆకస్మికంగా మృతిచెందాడు. తోటి వేతనదారులతో కలిసి కాలువలో మొక్కలు తొలగిస్తున్న సమయంలో ఒక్కసారిగా సొమ్మసిల్లి కుప్పకూలిపోయాడు. తోటి వేతనదారులు వచ్చి సపర్యలు చేసినా అప్పటికే చనిపోయాడు. టెక్నికల్ అసిస్టెంట్ లలితమ్మ, ఫీల్డ్‌అసిస్టెంట్ శ్రీరాములు ఇచ్చిన సమాచారం మేరకు ఏపీఓ పార్వతి ఘటనా స్థలానికి వచ్చి విషయం తెలుసుకున్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. గన్నెరాజుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

పిచ్చికుక్క దాడిలో 10 మందికి గాయాలు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు తిలక్‌నగర్ ప్రాంతంలో రెండు రోజులుగా పిచ్చికుక్క స్వైర విహారం చేస్తోంది. పది మందికిపైగా గాయాలపాలయ్యారు. బాధితులు పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి చేరుకుని టీకాలు వేయించుకుంటున్నారు. మున్సిపాలిటీలో కుక్కల బెడద ఇటీవల కాలంలో ఎక్కువైంది. కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆచరణలోకి రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి



గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం-సుర్లా రైల్వేస్టేషన్ల మధ్య శనివారం గుర్తు తెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ డి.హరినాథ్ తెలిపారు. మృతుడి వయసు 55 నుంచి 60 ఏళ్ల మధ్య ఉండవచ్చని, పసుపు లాల్చీ, నీలం రంగు పువ్వులు కలిగిన లుంగీ ధరించాడని పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. జీఆర్‌పీ ఎస్సై ఎస్‌కే షరీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్యాంగ మౌలిక సూత్రాలను పరిరక్షించాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ

శ్రీకాకుళం అర్బన్: శాస్త్రీయ సమాజ నిర్మాణానికి రాజ్యాంగ మౌలిక సూత్రాల రక్షణ అవసరమని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ అన్నారు. శ్రీకాకుళంలోని యూటీఎఫ్ కార్యాలయంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.గేయానంద్ అధ్యక్షతన సమావేశం వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవాడలోని ఎంబీవీ కేంద్రంలో ఏప్రిల్ 26, 27లలో జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, స్వావలంబన, సామాజిక న్యాయం, ఫెడరలిజంలపై జరుగుతున్న దాడిని ప్రజాసైన్స్ ఉద్యమం ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పీడీఎఫ్ పూర్వ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, మాజీ పీడీఎఫ్ ఎమ్మెల్సీల ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం, ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ (ఏఐపీఎస్ఎన్) కార్యవర్గ సభ్యులు జి.మురళీధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు రెడ్డి, వైస్ నాగేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్, ఎడ్యుకేషన్ సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్, సమత రాష్ట్ర కన్వీనర్ జి.నిర్మల, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సీహెచ్.జయప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డాక్టర్ ఖాలీషా బాషా, బి.మాణిక్యం శెట్టి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అరసవల్లి బ్రాంచ్, డి.నెం. 15-7(5)-24 & 25, కళింగ రోడ్డు, అరసవల్లి, శ్రీకాకుళం-532001, ఫోన్ : 9321822685, Email: ubin0821110@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

దిగువ వారికి
ఋణగ్రహీత: 1 (ఎ). శ్రీ వంకల అంజనేయులు, తండ్రి: కృష్ణమ్మ డి.నెం. 4-16, తంగివానిపేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532401. 1(బి). శ్రీమతి వంకల లక్ష్మి, భర్త: వంకల అంజనేయులు, డి.నెం. 4-16, పెద్దపాడు, తంగివానిపేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532401.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(3) తో చదువబడు సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు
ఇక్కడ ఋణగ్రహీతలు అయిన మీరు అరసవల్లి బ్రాంచ్ నుండి క్రింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు / ఇన్‌స్టాల్‌మెంట్/వడ్డీలు చెల్లించడంలో విఫలమయ్యారు/ అకౌంట్‌లను సంతృప్తికరంగా ఆపరేట్ చేయడంలో విఫలమయ్యారు మరియు అందువల్ల, ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, మీ ఖాతాలు తేది.31-03-2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడ్డాయి. తేది.31-03-2025 నాటికి రూ.10,89,559.55 పై (అక్షరాల పది లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల యాభై తొమ్మిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) మీ ఖాతా/లలో బకాయి ఉంది.
పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి ఋణగ్రహీత/తనఖాదారు నుండి బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ. తేదీ నాటికి అంటే తేది.31.03.2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	జరిమానా వడ్డీ (సింపుల్)	బ్యాంక్ చేసే ఖర్చులు/ ఛార్జీలు	నాటికి మొత్తం బకాయి
MLGEN	రూ.10,41,673.55 పై	రూ.47,886.00/-	0	0	రూ.10,89,559.55 పై

బకాయి ఉన్న సొమ్ములు లేదా బ్యాంక్‌కు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు, శ్రీ వంకల అంజనేయులు తేది.02.03.2016న డాక్యుమెంట్స్‌ను అమలు చేశారు మరియు దీని ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించారు.
తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు
శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం మున్సిపాలిటీ, శ్రీకాకుళం టౌన్, బలగ వార్డు, తూర్పు వైపున గల హడ్ కో కాలనీ, టౌన్ సర్వే నెం. 682 పార్టు, 31.58 చ।।గ।। లేదా 26.4 చ।।మీ।। అవిభాజ్యపు అనిర్దేశపు వాటాతో (శ్రీ కల్కి గణపతి రెసిడెన్సీ) 860 చ।।అ।। (ఉమ్మడి ఏరియాలతో కలుపుకొని) మూడవ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. టి-4మొత్తం 568.43 చ।।గ।। లేదా 475.432 చ।।మీ।।లలో గల స్థలము. మొత్తం స్థలం హద్దులు: సమీప డోర్ నెం. 1-5/1-27. తూర్పు: దివ్య శ్యామలాదేవి కాంపౌండ్ వాల్, దక్షిణం: 20అ।। వెడల్పు రోడ్డు, పడమర: హడ్కోకాలనీ రోడ్డు, ఉత్తరం: డా।। రాజేంద్రనాయుడుకు చెందిన కాంపౌండ్ వాల్. 31.58 చ।।గ।। (అవిభాజ్యపు)థర్డ్ ఫ్లోర్ లో ఫ్లాట్ నెం. టి-4 హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం.
కావున, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) ప్రకారం మీరు చెల్లించవలసిన మొత్తం రూ.10,89,559.55 పై (అక్షరాల పది లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల యాభై తొమ్మిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13 లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము, వడ్డీ & ఖర్చులు మొ।। పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును.
తేది : 07.04.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : అరసవల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వెంకటాపురం బ్రాంచ్, సింహద్వారం ఆర్చ్ దగ్గర, శ్రీకాకుళం-532005, ఫోన్ : 9666430518, Email: ubin028531@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

దిగువ వారికి
ఋణగ్రహీత: 1 (ఎ). M/s షణ్ముఖ స్టోన్ క్రషర్స్, ప్రొ।। శ్రీమతి నక్క పావని, భర్త: నక్క క్రిష్ణ, ఎస్.నెం. 278/2,3,4,5 & 279/19,22 సింగుపురం, గ్రామం, పోస్టు, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం జిల్లా-532405. 1(బి). శ్రీమతి నక్క పావని, భర్త: నక్క క్రిష్ణ, హెచ్.నెం.1-2, బైరి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532405. 2. హామీదారులు: 2 (ఎ) శ్రీ నక్క క్రిష్ణ, తండ్రి: మల్లేసు, హెచ్.నెం.1-2, బైరి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532405. 2 (బి). శ్రీ రెడ్డి జగన్నాథం, తండ్రి: అప్పారావు, చిన్న బరాటం వీధి, బలగ రూరల్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532001.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(3) తో చదువబడు సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు
ఇక్కడ ఋణగ్రహీతలు అయిన మీరు వెంకటాపురం బ్రాంచ్ నుండి క్రింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు /ఇన్‌స్టాల్‌మెంట్/వడ్డీలు చెల్లించడంలో విఫలమయ్యారు/ అకౌంట్‌లను సంతృప్తికరంగా ఆపరేట్ చేయడంలో విఫలమయ్యారు మరియు అందువల్ల, ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, మీ ఖాతాలు తేది.05.04.2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడ్డాయి. తేది.05.04.2025 నాటికి రూ.67,20,266.97 పై (అక్షరాల అరవై ఏడు లక్షల ఇరవై వేల రెండు వందల అరవై ఆరు రూపాయల తొంభై ఏడు పైసలు మాత్రమే) మీ ఖాతా/లలో బకాయి ఉంది.
పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి ఋణగ్రహీత/తనఖాదారు నుండి బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ. తేదీ నాటికి అంటే తేది.05.04.2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	జరిమానా వడ్డీ (సింపుల్)	బ్యాంక్ చేసే ఖర్చులు/ ఛార్జీలు	మొత్తం బకాయి
OCCGN	రూ.66,58,803.97 పై	రూ.61,463/-	0	0	రూ.67,20,266.97 పై

బకాయి ఉన్న సొమ్ములు లేదా బ్యాంక్‌కు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు, శ్రీమతి నక్క పావని, భర్త: నక్క క్రిష్ణ తేది.12.12.2018న డాక్యుమెంట్స్‌ను అమలు చేశారు మరియు దీని ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించారు.
తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు
ప్రాథమిక భద్రత: వర్తకం మరియు పుస్తక ఋణాలలో స్టాక్‌తో సహా అన్ని వసూలు చేయదగిన ఆస్తుల హైపోథికేషన్ మరియు ఫ్యాక్టరీ ప్రాంగణంలో & ఇతర చోట్ల ఉన్న ఫ్యాక్టరీ భవనం మరియు ప్లాంట్ & మెషినరీ యొక్క హైపోథికేషన్, ప్రస్తుత మరియు భవిష్యత్తులో (బ్యాంక్ ఫైనాన్స్ నుండి సృష్టించబడిన ఆస్తులు).
కొలాటరల్ సెక్యూరిటీ: 15488.20 చదరపు గజాలు లేదా 12950 చదరపు మీటర్లు విస్తీర్ణంలో RCC రూఫ్ బిల్డింగ్ 1099.23 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు కమర్షియల్ ల్యాండ్ EMD, నక్క పావని పేరు మీద ఇప్పటికే ఉన్న ప్లాంట్ మరియు మెషినరీతో ఎస్. నెం: 278/2,3,4,5 & 279/18,22 సింగుపురం గ్రామం, పోస్టు, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం. సరిహద్దులు: తూర్పు: రాళ్ల గుట్ట, దక్షిణం: గొండు దాలయ్య తదితరుల పోడి భూములు, పడమర: జోగి బోడయ్య తదితరుల పోడి భూములు. ఉత్తరం: గొండు దాలయ్య తదితరుల పోడి భూములు.
ఆస్తి సరిహద్దులు: సేల్ డీడ్ నెం. 1482/2014 ప్రకారం.
ఐటమ్-1: సర్వేనెం. 278/3 విస్తీర్ణం 0.65సెంట్లు. ఉత్తరం: ఐటమ్ నెం. 6లో మెట్ట భూమి, దక్షిణం: ఐటమ్ నెం. 2లో మెట్ట భూమి, తూర్పు: రాళ్ల గుట్ట, పడమర: జోగి బోడయ్య మెట్ట భూమి.
ఐటమ్-2: సర్వేనెం.278/4 విస్తీర్ణం 1.42 సెంట్లు. ఉత్తరం: ఐటమ్ నెం. 1లో మెట్ట భూమి, దక్షిణం: జి. చిన్నవాడు మెట్ట భూమి, తూర్పు: రాళ్ల గుట్ట & బి. సరస్వతి యొక్క మెట్ట భూమి, పడమర: గొండు నరసయ్య మెట్ట భూమి.
ఐటమ్-3: సర్వేనెం.278/5 విస్తీర్ణం 0.38 సెంట్లు. ఉత్తరం: బొర సరస్వతి మెట్ట భూమి, దక్షిణం: ఐటమ్ నెం.2లో మెట్ట భూమి, తూర్పు: రాళ్ల గుట్ట, పడమర: గొండు నరసయ్య మెట్ట భూమి.
ఐటమ్-4: సర్వేనెం.278/2 విస్తీర్ణం 0.63 సెంట్లు. ఉత్తరం: సిమ్ము యర్రయ్య మెట్ట భూమి, దక్షిణం: మెట్ట భూమి యజమానులు, తూర్పు: రాళ్ల గుట్ట, పడమర: జోగి బోడయ్య యొక్క మెట్ట భూమి.
ఐటమ్-5: సర్వేనెం.279/18 విస్తీర్ణం 0.32 సెంట్లు. ఉత్తరం: గొండు దాలయ్య మెట్ట భూమి, దక్షిణం: గొండు దాలయ్య మెట్ట భూమి, తూర్పు: మెట్ట భూమి యజమానులు, పడమర: గొండు దాలయ్య యొక్క మెట్ట భూమి.
ఐటమ్-6: సర్వేనెం.279/22 విస్తీర్ణం 0.15 సెంట్లు. ఉత్తరం: గొండు దాలయ్య మెట్ట భూమి, దక్షిణం: గొండు దాలయ్య మెట్ట భూమి, తూర్పు: మెట్ట భూమి యజమానులు, పడమర: గొండు దాలయ్య యొక్క మెట్ట భూమి.
కావున, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) ప్రకారం మీరు చెల్లించవలసిన మొత్తం రూ.67,20,266.97 పై (అక్షరాల అరవై ఏడు లక్షల ఇరవై వేల రెండు వందల అరవై ఆరు రూపాయల తొంభై ఏడు పైసలు మాత్రమే) ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13 లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము, వడ్డీ & ఖర్చులు మొ।। పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును.
తేది : 10.04.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : వెంకటాపురం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అరసవల్లి బ్రాంచ్. ఫోన్: 9321822685. Email id : ubin0821110@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

దిగువ వారికి
ఋణగ్రహీత: 1 (ఎ). శ్రీమతి సూరాడ నాగమణి, భర్త: ధనరాజు, డిఅర్.నెం. 13-9-121, మంగువారితోట, శ్రీకాకుళం-532001, 1 (బి) శ్రీమతి సూరాడ నాగమణి, భర్త: ధనరాజు, డి.నెం. 2-6-56, సెక్టార్-9, ఎం.వి.పి. కాలనీ, విశాఖపట్నం (అర్బన్), ఎల్.బి. కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017. ఆధార్ చిరునామా: 2 (ఎ). శ్రీమతి సూరాడ శ్రీదేవి, భర్త: ధనరాజు, డిఅర్.నెం. 13-9-121, మంగువారితోట, శ్రీకాకుళం-532001, 2 (బి) శ్రీమతి సూరాడ శ్రీదేవి, భర్త: ధనరాజు, డి.నెం. 2-6-56, సెక్టార్-9, ఎం.వి.పి. కాలనీ, విశాఖపట్నం (అర్బన్), ఎల్.బి. కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017.
సహ దరఖాస్తు దారు: శ్రీ మంగువలస శ్రీకాంత్, తండ్రి: రామారావు, డి.నెం. 4-3-62, పూజారి పేట, ఆముదాలవలస, శ్రీకాకుళం జిల్లా-532185.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(3) తో చదువబడు సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు
ఇక్కడ ఋణగ్రహీతలు అయిన మీరు అరసవల్లి బ్రాంచ్ నుండి క్రింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు / ఇన్‌స్టాల్‌మెంట్/వడ్డీలు చెల్లించడంలో విఫలమయ్యారు/ అకౌంట్‌లను సంతృప్తికరంగా ఆపరేట్ చేయడంలో విఫలమయ్యారు మరియు అందువల్ల, ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, మీ ఖాతాలు తేది.29.01.2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడ్డాయి. తేది.29.01.2025 నాటికి రూ.6,10,661.34 పై (అక్షరాల ఆరు లక్షల పది వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) మీ ఖాతా/లలో బకాయి ఉంది.
పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి ఋణగ్రహీత/తనఖాదారు నుండి బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ. తేదీ నాటికి అంటే తేది.29.01.2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	జరిమానా వడ్డీ (సింపుల్)	బ్యాంక్ చేసే ఖర్చులు/ ఛార్జీలు	మొత్తం బకాయి
ABPTL	రూ.5,93,216.81 పై	రూ.17444.53/-	0	0	రూ.6,10,661.34 పై

బకాయి ఉన్న సొమ్ములు లేదా బ్యాంక్‌కు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు, శ్రీమతి సూరాడ నాగమణి, భర్త: ధనరాజు తేది.28.07.2016న డాక్యుమెంట్స్‌ను అమలు చేశారు మరియు దీని ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించారు.
తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు
శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం జాయింట్ సబ్-రిజిస్ట్రార్, శ్రీకాకుళం మున్సిపాలిటీ, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం టౌన్, పాత శ్రీకాకుళం వార్డు, మంగువారి తోట, ఉత్తరం వైపు మున్సిపల్ రోడ్డు మరియు పడమర వైపు కలెక్టర్ బంగ్లా రోడ్డు టి.ఎస్.నెం. 318 పార్టు, అసెస్‌మెంట్ నెం.1085008679, డిఅర్.నెం.13-9-121/1, మొత్తం 41.67 చ।।గ।। 350 చ।।అ।।ల క్రింది అంతస్తుతో మరియు 350 చ।।అ।। మొదటి అంతస్తులో గల ఆర్.సి.సి. బిల్డింగ్. ఐటమ్-1 కొలతలు: తూర్పు నుండి పడమర: 12.5 అ।। లేదా 3.81 మీ।।, ఉత్తరం నుండి దక్షిణం: 30 అ।। లేదా 9.14 మీ।।.
హద్దులు: తూర్పు : ఐటమ్ నెం. 2 మరియు గనగల్లి లక్ష్మి మరియు ఇతరుల లెట్రిన్, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: గనగల్లి లక్ష్మి మరియు ఈ ఆస్తికి చెందిన ఉమ్మడి గోడ, ఉత్తరం: రోనంకి సూర్యనారాయణ మరియు ఇతరుల ఇల్లు.
ఐటమ్-2 కొలతలు: తూర్పు నుండి పడమర: 10 అ।।, ఉత్తరం నుండి దక్షిణం: 10అ।। మొత్తం 11.11 చ।।గ।।. హద్దులు: తూర్పు: బెహర తిరుమల మరియు ఇతరుల సుయ్య, మరియు రఘుపాత్రుని పార్వతి ఇల్లు, దక్షిణం: ఉమ్మడి 2 అడుగుల దారి మరియు గనగల్లి లక్ష్మి లెట్రిన్‌లు, పడమర: ఐటమ్ నెం.1, ఉత్తరం: రోనంకి సూర్యనారాయణ మరియు ఇతరుల ఇల్లు.
కావున, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) ప్రకారం మీరు చెల్లించవలసిన మొత్తం రూ.6,10,661.34 పై (అక్షరాల ఆరు లక్షల పది వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయలు మరియు ముప్పై నాలుగు పైసలు మాత్రమే) ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13 లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము, వడ్డీ & ఖర్చులు మొ।। పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును.
తేది : 31.01.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : అరసవల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

VEHICLE FOR SALE
■ మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న (2015 డిసెంబర్) ఇన్నోవ మ్యాక్సీ క్యాబ్ వెహికల్ అమ్మకానికి కలదు. ఫోన్ : 98851 11683, 96274 09046 [V- 2197]

PLOT FOR SALE
■ భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర VUDA లేఅవుట్‌లో 200 చ।।గ।। అమ్మకానికి కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 97059 40444 [SCA25002845]
■ అర్జంట్ సేల్ : సెంటు 2 లక్షలు మాత్రమే నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన, విశాఖ సిటీలో 24 లక్షలకే ఇళ్లు. ఫోన్ : 76619 73283, 83744 82518 [V- 2194]

TO-LET
■ శ్రీకాకుళం టౌన్ గుడివీధిలో 14x60 సైజ్ 3 ఫ్లోర్ డూప్లెక్స్ బిల్డింగ్ హౌస్ కమ్ గొడౌన్స్ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 8179091808 [SCA25002635]

WANTED
■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ: 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. © 99660 44671 [B-1270235]

■ కావలెను. కేర్ టేకర్స్ నర్సులు, విజయవాడలో పేషెంట్ల ఇళ్ళ వద్దనే వుండి చూసుకొనుటకు అత్యధిక జీతం+ వ+భో. ఆంధ్ర హోమ్‌కేర్స్ VJA © 91608 35559, 93473 80332 [B-001]
■ మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25-30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459. [SCA25003024]
■ Hyd-రియల్ ఎస్టేట్Co.కై మార్కెటింగ్ Exe. కావలెను.కోకాపేట, శంకరపల్లిలో విల్లాస్/ ఫ్లాట్స్ సేల్స్‌కై జీ+కమీ+ 2వీలర్+ రూం+ భో. ఫ్రీ. Age: 34,నె.లక్ష రూ. ఫ్రెష్/Exp. 7416396781 [HA-15036]
■ కన్సల్టెన్సీ కాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.7993583999 [HA-435]
■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-15188]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

